


# మనం

## మెదక్ | సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం | 1 | ఏప్రిల్ | 2026 | పేజీలు 4 | www.manamepaper.com


# గ్రామ, వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాపాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ 2 నుండి రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు మరియు వార్డు సభలను పకడ్బందీగా, పెద్ద ఎత్తున నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచించారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల కార్యదర్శులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు మరియు జిల్లా స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.**



సంగారెడ్డి, మార్చి 31మనం న్యూస్ ప్రతినిధి : ఈ సందర్భంగా గ్రామ-సభలు/వార్డు సభల నిర్వహణపై దిశా నిర్దేశం చేశారు. ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా నిర్ణయించిన షెడ్యూల్ మేరకు గ్రామసభలు/వార్డు సభలు నిర్వహించాలని,గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్రవ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లకు సూచించారు. స్థానిక ప్రజాప్రతినిధులను ఈ సమావే శాలకు ఆహ్వానించాలని తెలిపారు. ఈ సభలలో రాష్ట్ర

- మిగతా 2లో..



నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంపై

# ప్రత్యేక దృష్టి

## పాఠశాల, అంగన్వాడి కేంద్రాలపై కలెక్టర్ సమగ్ర పరిశీలన

**జిల్లాలో విద్యా , శిశు సంక్షేమ సేవల అమలు పరిశీలనలో భాగంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మంగళవారం కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల , అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసి, అక్కడి వసతులు, సేవల నాణ్యతపై సమగ్రంగా పరిశీలించారు. మొదట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన కలెక్టర్, తరగతి గదుల పరిస్థితి, పరిశుభ్రత, మరుగుదొడ్లు, త్రాగునీటి సదుపాయం, విద్యుత్ సరఫరా, పాఠశాల పరిసరాలు, కాంపౌండ్ వాల్ వంటి మౌలిక సదుపాయాలను క్షుణ్ణంగా పరిశీలించారు.**

సంగారెడ్డి, మార్చి 31 మనం న్యూస్ ప్రతినిధి : విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా పరిశీలించి, విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యతపై ఆరా తీశారు. భోజనం బాగుందని విద్యార్థులు తెలపడంతో కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులు, సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పలు చర్యలు చేపడుతోందని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య

- మిగతా 2లో..



# పోరాటాల అణచివేత సరికాదు

**అరెస్టులు, అణచివేతలతో పోరాటాలు ఆగవు**

**ఆశాల చలో హైదరాబాద్‌లో ప్రభుత్వ అత్యుత్సాహం సరైంది కాదు**

**ప్రభుత్వ వైఖరి నిరసనగా సిఐటియూసి భారీ నిరసన ప్రదర్శన, డాక్టరు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి**

2



# పోరాటాల అణచివేత సరికాదు

జహీరాబాద్ మార్చి 31 మనం న్యూస్: రాష్ట్రంలో అనేక రంగాల కార్మికులు తమ హక్కుల కోసం కనీస వేతనాల కోసం సమస్యల పరిష్కారానికి ఆందోళన పోరాటాలు చేస్తున్న సందర్భంగా ప్రత్యేకించి అసెంబ్లీ సమావేశాలు సందర్భంగా చలో హైదరాబాద్ నిర్వహిస్తున్న కార్మికులను అణిచివేస్తూ, అరెస్టు చేస్తూ, పెద్ద ఎత్తున నిర్బంధానికి ప్రయోగించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వం తాను ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే అమలు చేయాలని కార్మికులు కోరుతున్నారని, వాటిని పకడ్బందీగా అమలు చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్, ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు శశికళ ప్రభుత్వాన్ని డిమాండు చేశారు. మార్చి 28వ తేదీన జరిగిన ఆశా కార్మికుల చలో హైదరాబాద్ సందర్భంగా కార్మికులను ఎక్కడికక్కడ అరెస్టులు చేయడం నివసిస్తూ సిఐటి యూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జహీరాబాద్ లో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించి డాక్టరు బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.మహిపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో అధికారంలోకి వచ్చి కార్మిక వర్గ ఐక్యతను చీల్చడానికి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా సమస్యల పరిష్కారానికి పోరాడుతున్న కార్మికులను అరెస్టు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయడం సరైనది కాదని తక్షణమే కనీస వేతనం అమలు చేయాలని కార్మికులకు ఇచ్చిన హామీలను 18వేల రూపాయల వరకు కనీస వేతన హామీని తక్షణమే నిలుపుకోవాలని కోరారు. అలా కాకుండా పోరాడే వం-ర్గలను అణచేయడం సరైనది కాదని, దీంతో పోరాటాలు మరింత ఉధృతమవుతాయని, పోరాటాలు ఆగవని తక్షణమే సమస్యలు పరిష్కరించి, హామీలను అమలు చేయాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు నాయకులు నందమ్మ, శశిరేఖ, శ్యామల, కవిత, శాంతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పరిశ్రమల కోసం రైతుల నుండి బలవంత భూసేకరణ చేయొద్దు

**2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు మార్కెట్ విలువకు మూడంతలు కలిపి ఇవ్వాలి**

**పరిశ్రమలో స్థానిక యువకులకు ఉద్యోగాలు ఇవ్వాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య**



మనం న్యూస్ కొండాపూర్ మార్చ్ 31: పరిశ్రమల కోసం రైతుల నుండి బలవంత భూసేకరణ చేయొద్దని తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కే రాజయ్య అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. కొండాపూర్ మండలంలోని మాందాపూర్ గ్రామంలో సర్వ నెంబర్ 22 లో గల సుమారు భూమి 321 ఎకరాల భూమిని 200 మంది రైతులు గత దశాబ్దాల కాలంగా సాగు చేసుకుని జీవనం గడుపుతున్నారు. అట్టి భూమిని ్స్రఅబఃష పేరు తోటి రైతుల భూములను తీసుకొని రైతుల భూమిని బడా కంపెనీలకు అప్పజెప్పే ప్రయత్నం చేస్తుందని, భూములు ఇవ్వవలసి వస్తే 2013 చట్ట ప్రకారం పరిహారం మార్కెట్ రేటుకు మూడు రేట్లు కలిపి ఇవ్వాలి.ప్రతి కుటుంబానికి ఒక ఉద్యోగం, రైతుల ఒప్పందంతో భూములు తీసుకోవాలి. ప్రభుత్వాలు ఇష్టం వచ్చినట్టు భూములు తీసుకుంటే ఊరుకునేది లేదన్నారు. ఉన్నాయి.కబ్జాలల్లో ఉండి కాస్తులల్లో వారికి కూడా నష్టపరిహారం అందేలా చూడాలని,గతంలో పట్టా పాస్ పుస్తకాలు సర్టిఫికెట్లు ఉన్న భూప్రక్షాళన వచ్చిన తర్వాత కొన్ని పేర్లు రికార్డులలో లేవు కనుక వారికి కూడా నష్టపరిహారం ఇవ్వాలి గ్రామంలో ఉన్నటువంటి రైతులకు ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పరంగాన్యాయం చేకూరాలని 2013 చట్ట ప్రకారము నష్టపరిహారం చెల్లించాలని, ప్రభుత్వ ప్రైవేటు సంస్థ నిర్మిస్తే అందులో ప్రతి ఒక్కరికి ఉద్యోగం కల్పించాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం సహాయ కార్యదర్శి రమేష్ గౌడ్ మండల నాయకులు బాబురావు సందీప్ ఆంజనేయులు రైతులు నరసింహులు చంద్రయ్య రవి గోపాల్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# లైంగిక నేరాలకు పాల్పడే వారికి కఠిన శిక్షలు

**జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య**

**గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్, భరోసా కేంద్రాల తనిఖీ**



సంగారెడ్డి, మార్చి 31 మనం న్యూస్ ప్రతినిధి : జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి భవానీ చంద్ర మార్గదర్శకత్వంలో, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. సౌజన్య మంగళవారం సంగారెడ్డిలోని గ్రేస్ ఓల్డ్ ఏజ్ హోమ్ మరియు భరోసా కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, భరోసా కేంద్రాన్ని సందర్శించే బాధితులకు తక్షణమే న్యాయపరమైన సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు. పోక్సో చట్టం మరియు మహిళల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పిస్తూ, అవసరమైన న్యాయ సహాయం అందించాలని సూచించారు. లైంగిక నేరాలకు పాల్పడే వారిపై కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే వృద్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించి, వారి సంరక్షణకు తగిన చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్యం, సంక్షేమంపై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. కేంద్రాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. భరోసా కేంద్రానికి వచ్చే బాధితుల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎవరికైనా న్యాయ సంబంధిత సమస్యలు ఉన్నట్లయితే, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, సంగారెడ్డి కార్యాలయాన్ని సంప్రదించి ఉచిత న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో భరోసా కేంద్రం అధికారులు, ఓల్డ్ ఏజ్ హోమ్ అధికారులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్య, పౌష్టికాహారం అందించడంపై ప్రత్యేక దృష్టి

మొదటి పేజీ తరువాయి


అందించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని, ప్రతి విద్యార్థి చదువు పై దృష్టి పెట్టాలని సూచించారు. తదుపరి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించి కేంద్రంలోని వంటగది, పరిశుభ్రత, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించారు. పిల్లలకు గుడ్డు మరియు ఇతర పౌష్టికాహారం అందుతున్నదా అని ఆరా తీశారు. చిన్నారుల శారీరక మరియు మానసిక అభివృద్ధికి పౌష్టికాహారం అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం సరైన మోతాదులో పోషకాహారం అందించాలని ఆదేశించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పిల్లలకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, త్రాగునీరు, చల్లని వాతావరణం కల్పించాలని తెలిపారు. అనంతరం గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించిన కలెక్టర్, ఇండ్ల ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. పిమ్మట మోనిన్ పరిశ్రమను సందర్శించి పరిశీలించిన కలెక్టర్ పరిశ్రమలో అమలవుతున్న భద్రతా చర్యలు సంతృప్తికరంగా ఉన్నాయని కంపెనీ యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అశోక్, ఎంపీడీవో వేణుగోపాల్, సర్పంచ్ అనంతరెడ్డి, హౌసింగ్ ఏఈ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ/వార్డు సభలను పకడ్బందీగా నిర్వహించాలి

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ప్రత్యేకంగా రైతు భరోసా, గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను సభలో చదివి వినిపించాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే జూన్ 2 నుండి ప్రారంభం కానున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహార పథకం, ఇంటర్మీడియట్ విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విశయం కూడా ప్రజలకు వివరించాలని సూచించారు. సాంస్కృతిక కళాకారుల ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలో గ్రామసభలు/వార్డు సభల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుని ఈ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ పాండు, జెడ్పీ సీఈవో జానకి రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అనంత కులకర్ణి



పుల్కల్ మార్చి 31 (మనం న్యూస్) భారతీయ జనతా పార్టీ బీజేపీరాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా అనంత కులకర్ణి నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ రాష్ట్ర నాయకత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది. అనంత కులకర్ణి నియామకంపై పార్టీ శ్రేణులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా అనంత కులకర్ణి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించిన పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీని మరింత బలోపేతం చేయడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.


## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

చౌటకూర్ మార్చి 31 (మనం న్యూస్) : చౌటకూర్ మండలం కార్సోల్ గ్రామానికి చెందిన యువకుడు ఉదయ్ కిరణ్ 25 సంవత్సరాలు అనుమానాస్పద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. రాత్రి అందాజ 9.30 గంటల సమయంలో ఉదయ్ కిరణ్ తన గ్రామానికి చెందిన బోయిని విష్ణు యొక్క AP 29 డీఫ్ 4197 నంబర్ గల మోటార్ సైకిల్‌పై పనిమీద చౌటకూర్‌కు వెళ్లాడు. అనంతరం రాత్రి 10:00 గంటల ప్రాంతంలో గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బేగరి మాణిక్యం ఫోన్ చేసి, సరాపల్లి పీ పీ ఆర్ ఫంక్షన్ హాల్ సమీపంలో, నాందేడ్ నుండి హైదరాబాద్ వైపు వెళ్లే NH-161 రోడ్డుపక్కన కాలువలో ఉదయ్ కిరణ్ పడివున్నట్లు సమాచారం అందించాడు.సంఘటన స్థలానికి వెళ్లి చూసినప్పుడు ఉదయ్ కిరణ్ తల వెనుక భాగంలో తీవ్ర రక్తస్రావం, ముఖంపై గాయాలతో మృతిచెందినట్లుగుర్తించారు. మోటార్ సైకిల్ రోడ్డుపై పడివున్నట్లు కనిపించింది. సమాచారం అందుకున్న అంబులెన్స్ సిబ్బంది పరిశీలించి, అతడు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. ఇంటికి వస్తుండగా మార్గమధ్యంలో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయి ఉండవచ్చని కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదు చేయడంతో ఈ ఘటనపై ఎస్సై విశ్వజన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## వీరభద్రేశ్వర జాతర మహోత్సవం కార్యక్రమాల వెల్లడి



మనం న్యూస్,రాయికోడ్ మార్చి 31: తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా మండలకేంద్రమైన రాయికోడ్ లో కొలువుదీరిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర జాతర మహోత్సవాన్ని వచ్చే నెల ఏప్రిల్ 6వ తేదీ సోమవారం నుండి 11వ తేదీ శనివారం వరకు నిర్వహించనున్నట్లు మరియు కార్యక్రమాల వివరాలను ఒక సమావేశంలో ఆలయ చైర్మన్ కులకర్ణి ప్రభాకర్ రావు(సతీష్) ,కార్యనిర్వహణా ధికారి శివరుద్రప్ప వెల్లడించారు. 6వ తేదీ సోమవారం ఉదయం 6:00గంటలకు ధ్వజారోహ ణం, శిఖర పూజ, శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరుడికి అభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన,బసవేశ్వరుడికి అభిషేకం, ఉదయం 11:00గంటలకు హీరేమఠం లడ్‌గెరి బీదర్ పీఠాధిపతి శివచార్య గంగాధర స్వామి పాదపూజ,తీర్థప్రసాదాల వితరణ,రాత్రి 9:00 గంటల నుండి భజన కార్యక్రమం7వ తేది మంగళవారం ఉదయం 5:00గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వరస్వామికి మహారుద్రాభిషేకం, పూజాకార్యక్రమాల అనంతరం పల్లకి సేవ,అగ్నిగుండం మధ్యాహ్నం 3:00గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర కళ్యాణం అనంతరం బిచ్కుంద మఠం పీఠాధిపతి సద్గురు సోమలింగ శివచార్య స్వామిచే తీర్థప్రసాదాల వితరణ సాయంత్రం 6:00గంటల నుండి వీరభద్రేశ్వర దేవస్థానం నుండి బసవేశ్వర మందిరం వరకు రథోత్సవం అనంతరం పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం మొదటిభాగం ప్రదర్శన 8వ తేదీ బుధవారం ఉదయం 8:00 గంటలకు శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర,మల్లికార్జున స్వామికి సహస్రబిల్వార్చన మరియు వీరంజనేయ పూజ సాయంత్రం 5:00గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు రాత్రి 9:00 గంటల నుండి భజన కార్యక్రమం 9వ తేదీ గురువారం ఉదయం 8:00గంటలకు శతనామవళి తో బిల్వార్చన భద్రకాళి అమ్మవారికి కుంకుమార్చన రాత్రి 9:00 గంటల నుండి పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం రెండవభాగం ప్రదర్శన 10వ తేదీ శుక్రవారం ఉదయం శ్రీవీరభద్రేశ్వర అభిషేకం,ఆకుల పూజ,దంపతుల పూజ,రాత్రి 9గంటల నుండి భజన కార్యక్రమం 11వ తేదీ శనివారం ఉదయం శ్రీభద్రకాళి సమేత వీరభద్రేశ్వర స్వామి అభిషేకం సాయంత్రం 6:00 గంటల నుండి తిరిగి బసవేశ్వర మందిరం నుండి వీరభద్రేశ్వర దేవస్థానం కు రథోత్సవం రాత్రి 9:00 గంటల నుండి పెద్దిరాజు పెద్దమ్మ పౌరాణిక నాటకం మూడవభాగం ప్రదర్శన ఉంటుంది కావున ఈ కార్యక్రమాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అలాగే జాతర మొదటి రోజు నుండి ముగింపు వరకు ఆలయ సన్నిధిలో నిత్యం అన్నప్రసాద వితరణ ఉంటుందని అలాగే అన్నదానం చేయాలనుకునే వారు కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.



## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి

**50 శాతం ఫిట్మెంట్ తో పిఆర్సి వెంటనే ప్రకటించాలి**

**సానుకూలంగా స్పందిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి**


**పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి**





వర్గల్ మార్చ్ 31 మనం న్యూస్:విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో పిఆర్టియు ముందుండి పోరాటం చేస్తుండగా, ఇప్పటికే వివిధ సమస్యలను సీఎం రేవంత్ రెడ్డి ముందుంచినట్లు పిఆర్టియు రాష్ట్ర అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. వర్గల్ మండలం మజీద్ పల్లి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు గాయత్రీ దేవి ఉద్యోగ విరమణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మండల శాఖ బాధ్యులు చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఐదు దశాబ్దాల సంఘ ఆవిర్భావం నుండి ఉపాధ్యాయులకు మెరుగైన సౌకర్యాలు, ఎన్నో రాయితీలు కల్పించిన ఘనత పిఆర్టియు సంఘానికి దక్కుతుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా సంఘనీడలో ఉన్న ప్రతి ఉపాధ్యాయుడికి అండగా ఉంటుందగా, నిబద్ధత, కర్తవ్య నిష్టతతో విశిష్ట సేవలందించిన సంఘం ప్రతి ఉపాధ్యాయుడికి గౌరవం, గుర్తింపు తెచ్చిందని తెలిపారు. కాగా 50 శాతం ఫిట్మెంట్ తో ప్రభుత్వం వెంటనే పిఆర్సి ప్రకటించాలని డిమాండ్ చేశారు. పిఆర్సి కాలపరిమితి ముగిసి 30 నెలలు దాటుతున్న కమిటీ పేరుతో ప్రభుత్వం కాలయాపన చేస్తున్నట్లు విమర్శించారు. అలాగే ప్రభుత్వం ఉపాధ్యాయుల కు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులను మంజూరి చేయాలని, రిటైర్మెంట్ ఉద్యోగుల బకాయిలు ఒకే విడతలు చెల్లించాలని కోరారు. అయితే పదవి విరమణ పొందుతున్న గాయత్రీ దేవి విధి నిర్వహణలో మెరుగైన సేవలు అందించగా, సంఘ పటిష్టతకు కృషి చేసినట్లు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సునీత, రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, పిఆర్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇంద్రసేనారెడ్డి, శశిధర శర్మ, మండల సంఘ ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ పీ ప్రావీణ్య**



సంగారెడ్డి, మార్చి 31 మనం న్యూస్ ప్రతినిధి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా, వచ్చే నెల ఏప్రిల్ 2వ తేదీ నుండి జిల్లాలో నిర్వహించనున్న గ్రామసభలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మండల పరిషత్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పాండు, జెడ్పీ సీఈఓ జానకిరెడ్డి తదితరులతో కలిసి నిర్వహించిన వీడియో సమీక్ష సమావేశంలో గ్రామసభల ఏర్పాటుపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ గ్రామసభలను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి గ్రామసభ ఉదయం 10 గంటలకు ప్రారంభించాలని ఆదేశించారు . లబ్ధిదారుల ఎంపికకు సంబంధించిన వివరాలను ముందుగానే సిద్ధం చేయాలని, ప్రతి పథకం ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అధికారులను ఆదేశించారు. గ్రామసభలలో వ్యవసాయ శాఖకు సంబంధించిన రైతు భరోసా, రైతు బీమా, రుణమాఫీ, ధాన్యం కొనుగోలు, యాంత్రీకరణ పథకాలు, అలాగే ఆహార భద్రత కార్డులు, రేషన్ కార్డుల ద్వారా ఇంటింటికి సన్నబియ్యం పంపిణీ, చేయూత, మహాలక్ష్మి, గృహ జ్యోతి, మహిళా శక్తి, ఎస్‌హెచ్‌జీ రుణాలు, ఉపాధి హామీ పనులు తదితర ప్రభుత్వ పథకాలపై పూర్తి వివరాల సమాచారం అధికారుల వద్ద సిద్ధంగా ఉండాలని ఆదేశించారు . మహిళా రైతులకు రైతు బీమా, పింఛన్లు వంటి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారని తెలిపారు. త్వరలో అమలు కానున్న ప్రభుత్వ కొత్త పథకం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అన్నికుటుంబాలకు వర్తిస్తుందనే విషయాన్ని తెలియజేయాలని అన్నారు. ఇంటర్మీడియట్ విద్యార్థుల మధ్యాహ్న భోజన పథకం, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా వంటి కొత్త పథకాల వివరాలు కూడా గ్రామసభలలో వివరించాలన్నారు. యువత, స్వచ్ఛంద సంస్థలు, రైతులు, మహిళా సంఘాలు తదితరులు గ్రామసభలకు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, వృద్ధుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలని, వేసవి దృష్ట్యా తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. గ్రామసభల వివరాలను నోటీస్ బోర్డులలో ప్రదర్శించడంతో పాటు దండోరా, పోస్టర్ల ద్వారా గ్రామ ప్రజలకు విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. గ్రామ-సభలలో లబ్ధిదారుల జాబితాలు తప్పనిసరిగా సిద్ధంగా ఉంచాలని తెలిపారు.కొత్త దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేక కౌంటర్లు, ఫీడ్‌బ్యాక్ బాక్స్‌లు ఏర్పాటు చేయాలని, గ్రామసభలలో ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. జిల్లా అధికారులు కూడా ప్రతి గ్రామపంచాయతీకి హాజరై కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ వీడియో సమీక్ష సమావేశంలో మండల పరిషత్ అధికారులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆపత్కాలంలో ఆపన్న హస్తం ముఖ్యమంత్రి సహాయ నిధి

## కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి



జహీరాబాద్ మార్చి 31 మనం న్యూస్: జహీరాబాద్ పట్టణం ఆదర్శనగర్ కాలనీలోని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి నివాసంలో జహీరాబాద్ పట్టణం గడి వీధికి చెందిన రాజుకు 60 వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారుడికి సీఎం రిలీఫ్ ఫండ్ (సిఎం ఆర్ఎఫ్) చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ, రాజీవ్ ఆరోగ్యశ్రీని మరింత బలోపేతం చేసి, ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరు కై కృషి చేసిన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర రాజనర్సింహా, రాష్ట్ర సెట్విన్ సంస్థ ఛైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టరు సిద్దం ఉజ్వల్ రెడ్డిలకు చెక్కులు పొందిన లబ్ధిదారుడు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ ఛైర్మన్ మొహమ్మద్ యూనుస్, వివిధ వార్డుల మున్సిపల్ కౌన్సిలర్లు మొహమ్మద్ జహంగీర్ రంగా అరుణ్ కుమార్ నేత, మొహమ్మద్ నిజాం, సీనియర్ నాయకులు పట్లోళ్ళ శ్రీకాంత్ రెడ్డి, 14 వార్డు ఇంచార్జీ రాజ్ కుమార్, అశ్విన్ పాటీల్, అంజన్న, గోపాల్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయ కులు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# 12వ వార్డులో బోరు పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

గుమ్మడిదల ( మనం న్యూస్ ) మార్చి 31: గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో బోర్ పనులను స్థానిక కౌన్సిలర్ భక్తుల మాధవి సత్యనారాయణ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్య గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథలతో కలిసి సోమవారం నాడు బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ వేసవి రావడంతో దాహార్తి తీర్చేందుకు నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కి సీబీఎస్ఈ గుర్తింపు

## నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం : చైర్మన్ ప్రసాద్ రెడ్డి

ఐడిఎ బొల్లారం , మార్చి 31,(మనం న్యూస్) : ప్రతిష్టాత్మక జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ కి సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సీబీఎస్ఈ) అనుబంధం లభించిందని జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ చైర్మన్ ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయి విద్య అందించాలన్న లక్ష్యంతో మా ప్రయాణం కొనసాగుతుందని సీబీఎస్ఈ అనుబంధం రావడం తమ సంస్థకు గర్వకారణం అని తెలిపారు. తమ స్కూల్ సీబీఎస్ఈ అనుబంధ నెంబర్ 3630660 కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ గుర్తింపు ద్వారా విద్యార్థులకు మెరుగైన సిలబస్ ఆధునిక బోధనా విధానాలు, పోటీ పరీక్షలకు సమర్థమైన పునాది లభిస్తుందని చెప్పారు. జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ జర్నీ టు ఎక్సలెన్స్ అనే నినాదంతో ముందుకు సాగుతామని ఈ సీబీఎస్ఈ అనుబంధం మా విద్యా ప్రమాణాలను మరింత పెంచుతుందని, తల్లిదండ్రులు విద్యార్థి, విద్యార్థులు విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ అత్యుత్తమ ఫలితాలు సాధిస్తామని ప్రసాద రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా జాయ్ ఇంటర్నేషనల్ స్కూల్ ఫౌండర్,డైరెక్టర్ సతీష్ కుమార్ కి,స్మితా బోగరాజు కు, ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# 4వ వార్డులో బోరు పనులను ప్రారంభించిన సర్పంచ్ వినోద్ బాలరాజ్

ఝరాసంగం మనం న్యూస్ మార్చి 31 : 4వ వార్డులో బోర్ పనులను సర్పంచ్ వినోద్. బాలరాజ్ ఆధ్వర్యంలో ఉప సర్పంచ్. మమతా.అనిల్ కలిసి మంగళవారం నాడు బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ 5 యించుల నీరు పొడడం సంతోషకారం అన్ని వేసవి రావడంతో దాహార్తి తీర్చేందుకు నీటి ఎద్దడిని నివారించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు.జగదీష్. పాటిల్. అజీమ్. యేసప్ప. తోఫిక్. రవి. శశి కాంతు. మచ్చందర్. సామెల్. సంగన్న.సజ్జు సశీగ్రామ్ సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయ నిధి

## రాష్ట్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ డాక్టరు ఏ చంద్రశేఖర్



జహీరాబాద్ మార్చి 31 మనం న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు ఒక వరంలా పరిణమిస్తోందని జహీరాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ, రాష్ట్ర మాజీ మంత్రి డాక్టరు ఏ.చంద్రశేఖర్ ఆదేశాలతో వివిధ ప్రాంతాలకు చెందిన లబ్ది దారులకు 18 లక్షల 35 వేల, 500 రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి (సిఎం ఆర్ఎఫ్) చెక్కులను వేర్వేరుగా ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. నిరుపేదలకు ఒక వరం ముఖ్యమంత్రి సహాయనిది అని, నిరుపేదలు అనారోగ్యాని కి గురై తన సొంత ఖర్చులతో ఆసుపత్రిలో చికిత్స చేసుకున్న అనంతరం ఖర్చయిన బిల్లును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎం రిలీఫ్ ఫండుకు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వం వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేస్తుందని మాజీ మంత్రి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ డాక్టరు ఏ చంద్రశేఖర్ తెలిపారు. నియోజకవర్గంలోని జహీరాబాద్,న్యాలకల్, కోహీర్, ఝరాసంఘం, మొగుడంపల్లి, మండలాల లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండు చెక్కులను పార్టీ ఇంచార్జీ డాక్టరు ఏ చంద్రశేఖర్ సూచన మేరకు సిఎం ఆర్ఎఫ్ చెక్కులను జహీరాబాద్ ఆత్మ కమిటీ ఛైర్మన్ పట్లోళ్ళ రామలింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షులు హన్మంతరావు పాటిల్, శ్రీనివాస్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు, సర్పంచులు వీరారెడ్డి, రాజ్ కుమార్, స్థానిక మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సత్వార్ పిఏసిఎస్ ఛైర్మెన్ చంద్రశేఖర్ రెడ్డి, ఇప్పెపల్లి పిఏసిఎస్ మాజీ ఛైర్మెన్ వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు హుగ్గెల్లి రాములు, శేఖర్, విష్ణు, ఫైజ్, తదితరులు అందజేశారు. సిఎం ఆర్ఎఫ్ చెక్కులను అందుకున్న లబ్ధిదారులు రాష్ట్ర మాజీ మంత్రి డాక్టరు ఏ చంద్రశేఖర్ లకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు.



# బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వానితులుగా పట్లోల విజయ్ మోహన్ రెడ్డి



జహీరాబాద్ మార్చి 31 మనం న్యూస్: జహీరాబాద్ నియోజక వర్గం మండల కేంద్రమైన మొగుడంపల్లి గ్రామానికి చెందిన పట్లోళ్ళ విజయమోహన్ రెడ్డికి భారతీ-య జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వాని తులుగా నియమించారు. పట్లోళ్ళ విజయ్ మోహన్ రెడ్డికు బిజెపి రాష్ట్ర కార్యవర్గ ప్రత్యేక ఆహ్వాని తులుగా నియమిస్తూ, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ఈ మేరకు జారీ చేసిన ఉత్తర్వులు ఆయన అందాయి. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ముఖ్య శ్రేణులు, శ్రేయోభిలాషులు, తదితరులు వేర్వేరుగా తమ అభినందనలు తెలియజేస్తూ, ప్రత్యేకించి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ క్రమశిక్షణ గల కార్యకర్తగా, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే నాయకుడిగా పేరున్న మంచికి మారుపేరుగా నిలిచిన ప్రజా నాయకుడు, పేదల పెన్నిధి, అన్నివర్గాల ఆశాజ్యోతికి ఈ పదవి దక్కడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీని గ్రామ స్థాయి నుండి బలోపేతం చేయడంలో ఆయన కృషి మరువలేనిదని కొనియాడారు. ఈ నియామకం వల్ల పార్టీకి మరింత ఉత్సాహం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయ్ మోహన్ రెడ్డి తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించినందుకు పార్టీ అధిష్టానానికి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు, స్థానిక పార్టీ ముఖ్య నాయకులు నౌబాద్ జగన్నాథ్ లకు ప్రత్యేకించి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ విజయం కోసం, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తూ, పార్టీని మరింత బలోపేతం చేస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఆయన నియామకం పట్ల స్థానిక నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.